www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 9 నవంబరు 2022



26న విద్యార్థుల సాంస్కృతిక వేడుక

నరసాపురం: ఈ నెల 26న విద్యార్థుల సాంస్కృతిక వేడుకను నిర్వహించనునట్లు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పట్టణ అధ్యక్షులు ఎం.జాన్, కార్యదర్శి ఎ.మురళీకృష్ణ తెలిపారు. పట్టణంలోని వాణి నర్సింగ్ హోమ్ వద్ద విద్యార్థుల సాంస్కృతిక వేడుక బ్రోచర్‌ను డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాంస్కృతిక వేడుకల నిర్వహణ అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుల్లో ముందుండాలని ఆకాంక్షించారు. దీంతోపాటు కళల్లోనూ ప్రతిభ చాటుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం.జాన్, ఎ.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి సాంస్కృతిక వేడుకలు దోహదపడతాయన్నారు. మేధావులు, ప్రముఖులు, సాహితీవేత్తలు ఈ వేడుకలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు ఎం.సాయికృష్ణ, ఎస్.ఫణీంద్రచౌదరి, పి.సాగర్ పాల్గొన్నారు.

ఆహ్లాదకరం .. పేరుపాలెం బీచ్



సముద్ర స్నానాలు చేస్తున్న పర్యాటకులు

కార్తీకమాసం నేపథ్యంలో అధిక సంఖ్యలో

తరలివస్తున్న పర్యాటకులు

బీచ్ వద్ద పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి - మొగల్తూరు

కార్తీక మాసం నేపథ్యంలో పేరుపాలెంబీచ్ వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. మండలంలోని పేరుపాలెం సౌత్ నుంచి కెపిపాలెం సౌత్ వరకూ సుమారు పది కిలోమీటర్ల వరకూ సముద్రతీరం విస్తరించి ఉంది. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఈ ప్రాంతానికి లక్షలాది మంది పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు తరలివస్తుంటారు. ఇసుక తిన్నెలపై ఆటలతో పాటు సముద్ర స్నానాలు చేస్తూ ఆహ్లాదంగా గడుపుతారు.

ప్రకృతి ప్రేమికులకు వరం ..

పేరుపాలెంబీచ్ ప్రకృతి ప్రేమికులకు వరం. తీరం పొడవునా సరివే కొబ్బరితోటలతో పచ్చదనం పరుచుకున్నట్లు ఉంటుంది. ఇక్కడకు వచ్చే ప్రకృతి ప్రేమికులకు చక్కని అనుభూతి కలిగిస్తుంది. ఉప్పుటేరు సముద్రంలో కలిసే మోళ్లపర్రు నుంచి కెపిపాలెం సౌత్‌లోని ఉప్పుమడుల రోడ్డు వరకూ బీచ్ పొడవునా సరివే, కొబ్బరి తోటలు ఏపుగా పెరిగి ఉన్నాయి. దీంతో వీటి నీడన పర్యాటకులు సేద తీరుతుంటారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి..

బీచ్ పరిధిలో పలు దేవాలయాలు ఉన్నాయి. కనకదుర్గ బీచ్‌లో 54 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం, అష్టలక్ష్ములు, సమేత మత్య నారాయణస్వామి, షిర్డీ సాయిబాబా ఆలయాలు ఉన్నాయి. పేరుపాలెం బీచ్ వద్ద వెంకటేశ్వరస్వామి ఆలయం, కెపిపాలెం బీచ్‌లో రుక్మాబాయి సమేత పాండు రంగస్వామి, వేళాంగిణిమాత ఆలయాలు ఉన్నాయి .

బీచ్‌కు చేరుకునేదిలా ..

బీచ్‌కు చేరుకోవడానికి రహదారి మార్గాలు ఉన్నాయి. భీమవరం నుంచి వచ్చే పర్యాటకులు దిరుసుమర్రు, కాళీపట్నం, ముత్యాలపల్లి మీదుగా లేదా గునుపూడి, తాడేరు, పెదగరువు, వెంప, మొగల్తూరు, ముత్యాలపల్లి మీదుగా పేరుపాలెంబీచ్‌కు చేరుకోవచ్చు. నరసాపురం నుంచి వచ్చే పర్యాటకులు సీతారాంపురం, తూర్పుతాళ్లు మీదుగా లేదా సీతారాంపురం, మొగల్తూరు, ముత్యాలపల్లి నుంచి పేరుపాలెం బీచ్‌కు చేరుకోవచ్చు. నర్సాపురం నుండి ఆర్‌టిసి బస్సు సౌకర్యం ఉంది.

అలల ఉధృతి ఎక్కువ...

పేరుపాలెం బీచ్ వద్ద అలల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. గత 20 సంవత్సరాల కాలంలో సముద్ర స్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు లోపల కొట్టుకుపోయి సుమారు 300 మంది పైబడి మృత్యువాత పడ్డారు. అందుకే ఏటా కార్తీక మాసంలో పెద్ద సంఖ్యలో వచ్చే పర్యాటకుల రక్షణ నిమిత్తం అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. పర్యాటకులకు తెలిసేలా ఫ్లెక్సీలు, భారీ కేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. గజ ఈతగాళ్లను, పోలీసు అధికారులు సిబ్బందిని నియమించారు. బీచ్‌లో సముద్ర స్నానాలు చేసే వారు నిర్దేశిత ప్రాంతంలో స్నానం చేయానికి అధికారుల అనుతిస్తున్నారు.

వసతి సౌకర్యం..

పేరుపాలెంబీచ్‌లో ప్రభుత్వ, ప్రయివేటు వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయి. నిర్ణీత రుసుం వెచ్చించి వాటిని వినియోగించుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఆహార విక్రయ కేంద్రాలు కూడా ఉన్నాయి.

పర్యాటకులకు ఇబ్బంది లేకుండా..

డాక్టర్ ఆర్‌సి ఆనందకుమార్, ఎంపిడిఒ, మొగల్తూరు


బీచ్‌కు వచ్చే పర్యాటకులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేశాం. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా ఒడ్డున వసతి కల్పిస్తున్నాం. బీచ్ వద్ద ఏర్పాటు చేసిన రక్షణ వలయంలో మాత్రమే పర్యాటకులు స్నానాలు చేయాలి. అది దాటి లోపలికి వెళ్లకూడదు. పర్యాటకులు సహకరించాలి. ఆనందంగా గడిపి సురక్షితంగా ఇళ్లకు తిరిగి వెళ్లాలి.



బీచ్‌కు వెళ్లే మార్గంలో పచ్చని చెట్లు



బీచ్ వద్ద ఉన్న వేళాంకిణి మాత ఆలయం



రికార్డులు తనిఖీ చేస్తున్న జెసి మురళీ

సచివాలయాల్లో జెసి ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం పట్టణంలోని వార్డు సచివాలయాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళీ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక 6, 7, 9వ వార్డు సచివాలయాల్లో తనిఖీలు నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను నిరుపేదల ఇళ్ల వద్దే అందించేలా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టారన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే దిశగా సిబ్బంది పని చేయాలన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను పథకాల వారీ నోటీసు బోర్డులో ఉంచాలని, అనర్హుల జాబితాను కూడా నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. ప్రతిరోజూ సచివాలయ పరిధిలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించాలని, వాటిని అదేరోజు సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించాలని అన్నారు. సచివాలయ ఉద్యోగులు, వార్డు వాలంటీర్లు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. శాఖల వారీగా సచివాలయ ఉద్యోగులను వర్క్‌ప్లాన్ అడిగి తెలుసుకున్నారు. ఏ చిన్న ఫిర్యాదూ లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.బాలస్వామి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

11, 12 తేదీల్లో వ్యకాస జిల్లా మహాసభ

ప్రజాశక్తి - పాలకోడేరు

ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించబోయే వ్యవసాయ కార్మిక సంఘం 31వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శృంగవృక్షం హైస్కూల్ ఆవరణలో జార్జి అధ్యక్షతన మంగళవారం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీ, భూమి, ఉపాధిహామీ సమస్యలపై నికరంగా పని చేస్తుందన్నారు. ఈ మహాసభకు 19 మండలాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలో గత మూడేళ్లలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించి రానున్న మూడేళ్లలో నిర్వహించబోయే ఉద్యమ, పోరాట కర్తవ్యాలను రూపొందించుకుంటామన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.రవి హాజరు కానున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు బల్ల చిన వీరభద్రరావు, శేషపు ఆశ్రియ్య, కండెల్లి సోమరాజు, జక్కంశెట్టి వెంకటలక్ష్మి, పోతుల మృత్యుంజయ, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, ఎడ్ల మోహన్‌రావు, మూడే మోజేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు

ప్రజాశక్తి - భీమవరం

అటవీ సహాయ సంరక్షణ అధికారి నియామక పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పోస్టుల నియామకానికి సంబంధించి ఎపిపిఎస్‌సి ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్న పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా దాసి రాజు మాట్లాడుతూ పరీక్షలను తాడేపల్లిగూడెం శశి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులకు అవసరమైన తాగునీరు ఏర్పాటు చేయడంతోపాటు మెడికల్ క్యాంప్‌ను కూడా నిర్వహించి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతి లేదని, కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్‌లో సెల్‌ఫోన్ డిపాజిట్ చేసి రశీదు పొందాలన్నారు. మాస్క్, హ్యాండ్ శానిటైజర్, ట్రాన్సురెంట్ వాటర్ బాటిల్, బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. సమావేశంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ అధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ సెక్షన్ అధికారి ఎస్‌కె.ఖాసిం వలీ, తాడేపల్లిగూడెం తహశీల్దార్ అప్పారావు, పరీక్షల లైజాన్ అధికారి పి.అనురాధ, పరీక్షల కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ ఇ.నాగార్జున, డిఎంహెచ్‌ఒ కార్యాలయ ఎఒ డాక్టర్ వెంకటరామన్, ఎపిడిసిఎల్ ఎఇ పి.పద్మశ్రీ, ఎఎస్ఐ సాయిబాబు, శశి ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధి టి.శేఖర్, తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సోమేశ్వరరావు పాల్గొన్నారు.




అధికారులతో సమీక్షిస్తున్న ఆర్‌డిఒ దాసి రాజు

సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - ఆచంట

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసా రామ్మోహన్‌రావు తెలిపారు. చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేమవరం గ్రామ సచివాలయం వద్ద చేనేత కార్మికులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసా రామ్మోహనరావు నాయకత్వ ప్రతినిధి బృందం సచివాలయ కార్యదర్శి డి.నానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతకు జిఎస్‌టిని రద్దు చేయాలని, చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న దుస్తులను చేనేతవే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు విశ్వనాథం, సుబ్బారావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శి నానికి వినతిపత్రం అందజేస్తున్న రామ్మోహన్‌రావు

ఆక్వా ల్యాబ్‌ల గురించి రైతులకు వివరించాలి

ఫిషరీస్ యూనివర్సిటీ డీన్ డి.రవీంద్రకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - ఉండి

ఉండి మత్స్య పరిశోధనా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫీడ్, వాటర్ క్వాలిటీ టెస్టింగ్, చేపలు, రొయ్యల్లో వ్యాధుల నిర్ధారణ పరీక్షల లేబరేటరీ సౌకర్యాలను ఆక్వా రైతులు ఉపయోగించుకోవాలని ఫిషరీస్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ డి.రవీంద్రకుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక మత్స్య పరిశోధనా కేంద్రంలో మూడు రోజులపాటు ఆక్వా కల్చర్‌లో వ్యాధుల నిర్ధారణ, నివారణ అనే అంశంపై గ్రామీణ ఆక్వా అసిస్టెంట్లకు, ఆక్వా ల్యాబ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉండి మత్స్య పరిశోధనా కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.నీరజ అధ్యక్షత వహించారు. రవీంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయాలంటే గ్రామీణ ఫిషరీస్ అసిస్టెంట్లకే సాధ్యమన్నారు. నిరంతరం ఆక్వా రైతులతో సంబంధాలు ఉండే ఫిషరీస్ అసిస్టెంట్లు రైతులకు మేత, హెల్త్ యాజమాన్యాలపై చక్కని సూచనలు అందించాలన్నారు. ఫీడ్, నీరు, మట్టి, వ్యాధుల పరీక్షలకు అత్యంత అధునాతన యంత్రాలు ఉండి మత్స్య పరిశోధనా కేంద్రంలో ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో ఖర్చు తగ్గించి ఆక్వా ప్రగతి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న సూచనలనూ రైతులకు చేరవేయాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఈక్విడార్‌లో రొయ్యల ఉత్పత్తి ఖర్చు బాగా తక్కువగా ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో మన దేశం నుండి రొయ్యల ఎగుమతులు బాగా తగ్గాయన్నారు. ప్రధానంగా ప్రతి రైతూ చెరువును పూర్తిగా ఎండగట్టాకే సాగుకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు ఈ విధంగా చేస్తే ఆక్వా సాగులో వ్యాధులు తగ్గుతాయన్నారు. ఉండి మత్స్య పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.నీరజ మాట్లాడుతూ కేంద్రంలో అధునాతన లేబరేటరీలను రైతులు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఆక్వా టెక్నాలజీ సంస్థ ఎన్‌ఒజైమ్ ఎమ్‌డి సింగులూరి వీరన్న, రైతుసంఘం అధ్యక్షులు గాదిరాజు నాగేశ్వరరాజు, విష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆర్‌అండ్‌డి డీన్ జి.శ్రీనివాసరాజు, ఎ.సాయిభరత్, పరిశోధనా స్థానం సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న డీన్ రవీంద్రకుమార్‌రెడ్డి

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

మృత్యుంజయ సొసైటీ సిఇఒ పారుపల్లి ఏసురత్నం

ప్రజాశక్తి - ఆచంట

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు మృత్యుంజయ సహకార పరపతి సంఘం సిఇఒ పారుపల్లి ఏసురత్నం అన్నారు. మంగళవారం సొసైటీ ఆవరణలో వాలంటీర్లకు, అగ్రికల్చర్ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లకు ధాన్యం సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా కనీస మద్దతు ధర అందించే విధంగా పనిచేయాలని సూచించారు. పిసిసి, అసిస్టెంట్లుగా ఉన్న అటువంటి గ్రామ వాలంటీర్లు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం సేకరణలో అవసరమైన గోనె సంచులు హమాలీలు రవాణా వాహనాలను తమకు కేటాయించిన రైతు భరోసా కేంద్రాల్లో ఉంచాలని సూచించారు. తూకం వేసి కట్టిన తర్వాత రూట్ అసిస్టెంట్, గ్రామ వాలంటర్ ధాన్యం బస్తాలను నింపిన వాహనంలో దగ్గర్లో ఉన్న వే బ్రిడ్జ వద్దకు తీసుకెళ్లి తూకం వేసి మొబైల్ యాప్‌ను నమోదు చేసి కొనుగోలు పత్రంతోపాటు ట్రాక్ సీట్ జనరేట్ చేసి ధాన్యం కొనుగోలు పత్రాన్ని రైతులకు అందజేయాలన్నారు. అనంతరం ఏ బ్రిడ్జి వద్ద రైతు ఫొటోను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రం వద్ద ఐదు రకాల పరీక్షలు విధిగా చేయాలన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలూ రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు విఎఒలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



టెక్నికల్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న సొసైటీ సిఇఒ ఏసురత్నం

ధాన్యం కొనుగోలు కేంద్రంలో కమిషనర్, జెసి తనిఖీలు


ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మండలంలోని చిన్నతాడేపల్లిలోని రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిషనర్ అరుణ్‌కుమార్ జాయింట్ కలెక్టర్ మురళీతో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఏ విధంగా కొనుగోలు చేస్తున్నారు, రైతుల పేర్లు నమోదు ఎలా చేస్తున్నారు, ఏ విధంగా టోకెన్లు జారీ చేస్తున్నారు తదితర వివరాలు పరిశీలించారు. అనంతరం రైతుభరోసా కేంద్రం వద్ద రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం ఎంతుందో పరిశీలించారు. రైతులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, డిఎస్‌ఒ ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిసిఒ రవికుమార్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఎపి ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ ఎన్నిక ఇటీవల ఏలూరులో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా మహాసభలో జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. దీనికి సంబంధించి వివరాలను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి.జ్యోతి విలేకరులకు తెలిపారు. గౌరవాధ్యక్షులుగా కె.రాయ్, అధ్యక్షురాలుగా చింతపల్లి లక్ష్మి, ఉపాధ్యక్షులుగా బి.ఆదిలక్ష్మి, ప్రశాంతి, జి.యతిశ్రీ, కార్యదర్శులుగా షేక్ షిరినే బేగం, వరలక్ష్మి, రాజేశ్వరి ఎన్నికయ్యారు. కోశాధికారిగా ఎస్.లారెన్స్ కుమారి, కమిటీ సభ్యులుగా దేవి (కాళ్ల), దేవి (ఉండి), లావణ్య, అమ్మాజీ, వెంకటలక్ష్మి, కమల, దీపిక, లక్ష్మీ కుమారి, జానకి, శైలజ, రమాదేవి, విజయలక్ష్మి, రమాదేవి, రామలక్ష్మి ఎన్నికయ్యారని తెలిపారు.



ఎన్నికైన డి.జ్యోతి, ఎస్.లారెన్స్ కుమారి, చింతపల్లి.లక్ష్మి

పెన్షనర్స్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

ప్రజాశక్తి - భీమవరం

స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా నాయకులు జి.జేమ్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 2022-25 సంవత్సరానికి పెన్షనర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా ఎన్ఎస్-ఎస్.పాల్, అసోసియేట్ అధ్యక్షులుగా పి.విద్యాసాగర్, కార్యదర్శిగా పి.సీతారామరాజు, కోశాధికారిగా పివిఆర్ఎస్ఎస్.సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కెవివి.ముత్యాలరావు, ఐ.రామ చంద్రరాజు, జెవి.సుబ్బారావు, పి.కృపావరం, జాయింట్ సెక్రటరీస్‌గా డివిఎస్ఎస్ఎన్.రాజు, ఎ.సత్య నారాయణ ఆర్.రంగరాజు, కార్యవర్గ సభ్యులుగా ఎల్.వీరాస్వామి, జి.జయరాజు, టిఎస్‌కెవి.సత్య నారాయణ, కె.చంద్రరావు, వి.భాస్కరరావు, ఎం.విల్సన్‌బాబు, పి.లక్ష్మీరావు, జి.భూలక్ష్మిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ సాగి సత్యనారాయణరాజు వ్యవహరించగా, పరిశీలకునిగా పాలకొల్లు యూనిట్ సెక్రటరీ పి.ప్రతాప్‌రాజు వ్యవహరించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు



ప్రజలకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

ఆగర్తిపాలెంలో ఫ్యామిలీ ఫిజిషియన్

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

ఆగర్తిపాలెంలో సచివాలయ పరిధిలోని హెల్త్‌అండ్‌వెల్ నెస్ సెంటర్లో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం వైస్ ఎంపిపి పడవల పాండవులు సునీల్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.నవ్యజీవన్, 104 వాహనం వైద్యాధికారి డాక్టర్ పి.వి.నారాయణ వైద్య సేవలందించారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోట బుల్లి రాజు, ఆరోగ్య విస్తరణాధికారి కె.ప్రభాకర్, ఎంఎల్‌హెచ్‌పి బుగ్గే రాజశ్రీ, మేడిది మధుకుమార్, లక్ష్మీ కాంతం, ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న మండల ప్రత్యేక అధికారి కిషోర్‌కుమార్

ఇళ్ల నిర్మాణం పై సమీక్ష

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలో పలు పంచాయతీల్లో చేపడుతున్న జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేసేలా సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి కె.కిషోర్ కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జి.స్వాతి మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ఇళ్ల నిర్మాణం ఎలా జరుగుతుందో అడిగితెలుసుకున్నారు. అనంతరం ఈ సర్వీస్, పారిశుధ్యం, సీజనల్ వ్యాధులతో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ పి.ఆంజనేయరాజు, ఇఒపిఆర్‌డి డి.భాస్కరరావు, ఎంఎస్ ప్రభాకర్ రావు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన శేషుబాబు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఎపి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళవారం వైసిపి రాష్ట్ర రాజకీయ సలహా మండలి సభ్యులు, మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబు అమరావతిలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఇటీవల శేషుబాబును ఉండి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిన నేపథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి సజ్జలతో చర్చించారు. పాలకొల్లు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి కూడా చర్చించినట్లు తెలుస్తోంది.



అమరావతిలో సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన మేకా శేషుబాబు



నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - ఆచంట

రోడ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. కరుగోరుమిల్లిలో నెల్లివారిపేట నుంచి అంబేద్కర్ కాలనీ వరకూ రూ.1.20 కోట్లతో నిర్మిస్తున్న సీసీ రోడ్లతో పాటు, జిల్లా పరిషత్ హైస్కూల్, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను చిల్లే లావణ్య పరిశీలించారు. కార్యక్రమంలో కరుగోరుమిల్లి, భీమలాపురం గ్రామ ఇన్‌ఛార్జులు ముత్యాల నాగేశ్వరరావు, మొల్లేటి రామకృష్ణ, నాయకులు మైలే ఏసురత్నం, కొక్కిరి రాంబాబు, మారే బుల్లిరాజు, దేవళ్ల లక్ష్మణరావు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులోని కైలాసవనంలో రంగులు వెంటనే పూర్తి చేయాలని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు. ఆయన పట్టణంలోని హిందూ శ్మశానవాటికను మంగళవారం పరిశీలించారు. నాలుగేళ్లుగా దీన్ని మెయింటెన్ చేయక శిథిలావస్థకు చేరిందని, పెయింటింగ్ పూర్తి చేయకపోతే మరింత నష్టం వస్తుందని చెప్పారు. పాడైన స్నానఘట్టం, ఓం కారంకు ఎంపీ కనకమేడల రవీంద్ర రూ.10 లక్షలు ఇచ్చారని చెప్పారు. పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.



హిందూ శ్మశాన వాటికను పరిశీలించిన నిమ్మల రామానాయుడు

బ్రాండెడ్ వస్తువులు తయారు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

లేస్‌పార్కులో బ్రాండెడ్ వస్తువులు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. మంగళవారం మండలంలోని సీతారామపురంలో ఉన్న లేస్‌పార్కును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ లేస్ పార్కులో శిక్షణ పొంది స్వయం ఉపాధి ద్వారా లేసు వస్తువులు అమ్ముకునేలా లేసు అల్లికలు నేర్చుకున్న వారి ప్రతి ఇంటి వద్ద కూడా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. లేస్ వస్తువులు కావాలంటే నరసాపురం వచ్చి కొనుగోలు చేసుకునే విధంగా నూతన డిజైన్లు రూపొందించి, వస్తువులను తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. లేస్ పార్కుకు అవసరమైన ముడి సరుకు ఆప్కో, లేపాక్షి అధికారులతో మాట్లాడి హోల్‌సేల్‌గా ఇప్పిస్తామన్నారు. గతంలో తయారు చేసిన లేస్ వస్తువులను పరిశీలించారు. వాటిని శుద్ధిచేసి అమ్మకానికి ఉపయోగపడతాయేమో పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, మేనేజర్ డి.వెంకటేశ్వరరావు, లేస్ పార్క్ అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, కోశాధికారి గంగిరెడ్డి నాగ సునీత, కార్యదర్శి పోలిశెట్టి సుందరి, డైరెక్టర్లు పాల్గొన్నారు.



లేసు ఉత్పత్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రీసర్వేకు నూతన మార్గదర్శకాలు

జిల్లా జాయింట్ కలెక్టర్ మురళీ

ప్రజాశక్తి - భీమవరం

భూముల రీసర్వేలో ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలు, నియమ నిబంధనలు అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళి అన్నారు. స్థానిక బివి.రాజు కళాశాలలో స్వామిత్వా, ఆర్ఒఆర్, మ్యూటేషన్, పట్టా సబ్‌డివిజన్ అంశాలపై వర్క్‌షాప్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతి విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకుని అవగాహన కల్గి ఉండాలన్నారు. స్వమిత్వా నియమ నిబంధనలు పూర్తిగా తెలుసుకోవాలని, మ్యూటేషన్లో వచ్చిన మార్పులు గమనించాలని సూచించారు. ఏ డాక్యుమెంట్లు తీసుకోవాలి, ఏ డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలి అనే విషయాలు పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, డిఆర్ఒ దాసి రాజు, డిపిఒ ఎం.నాగలత, భూసర్వే శాఖ ఎడి జాషువా, కలెక్టర్ కార్యాలయ ఎఒ దుర్గాకిషోర్, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెసి మురళీ

రజక వృత్తిదారుల రక్షణ చట్టం తేవాలి

ప్రజాశక్తి - వీరవాసరం

రజక వృత్తిదారులకు రక్షణ చట్టం తీసుకురావాలని రజక వృత్తి దారుల మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం రజక వృత్తిదారుల మండల సమావేశం పాలకోడేటి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. మండలంలో రజకులకు కేటాయించిన చెరువుల్లో పూడిక తీసి వచ్చే వేసవికి కొత్త నీరు నింపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో బట్టలు ఆరబెట్టుకునే స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, అవి ఆక్రమణలకు గురికాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిఒ 343 ప్రకారం ఒక గ్రామంలో రజక వృత్తి చేసుకుంటూ ఒక్క కుటుంబం జీవిస్తున్నా ఆ కుటుంబానికి బట్టలు ఉతకడానికి చెరువు కేటాయించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు యండమూరి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వృత్తిదారులందరికీ సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. యాభై సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంకెళ్ల సూర్యనారాయణ, కొప్పిశెట్టి శ్రీను, మండపాక కొండ, బి.మంగరాజు, నరసన్న, కృష్ణ, సహదేవుడు పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యాన పేదలకు దుస్తుల పంపిణీ

తణుకు:పట్టణంలోని నిరు పేదలకు మానవత ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక కొండాలమ్మ పుంతరోడ్డులో రోడ్డు పక్కనే నివాసముంటున్న నిరుపేదలకు మానవత సభ్యులు పూలమాల వీరభద్రం తండ్రి మూర్తిరాజు ఆర్థిక సహకారంతో రూ.6 వేల విలువ చేసే దుప్పట్లు, చీరలు అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు ఆలపాటి సుబ్బారావు తెలిపారు. పేదలకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాంతిర్యాలీ ఛైర్మన్ గమిని రాంబాబు, పూలమాల వీరభద్రం, ఎ.బాలజీ, ఆర్జి భాస్కరరావు, ఆకెళ్ల సుబ్రహ్మణ్యం, బొద్దాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు మట్టపర్రులో జెడ్‌పి ఛైర్మన్ పర్యటన

పాలకొల్లు:జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ ఈనెల 9వ తేదీ బుధవారం పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలో 3వ రోజు పర్యటించనున్నారు. 93వ రోజు 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఉదయం 11 గంటలకు యలమంచిలి మండలం ఆర్యపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల్గొనాలని ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

న్యాయం చేయండి!

ఒకరి భూమి పేరుపై వేరొకరికి సర్టిఫికెట్ మంజూరు

తమకు సంబంధం లేదంటున్న ఎంపెడా సిబ్బంది

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

తన భూమి పేరుపై వేరొకరికి ఎంపెడా సర్టిఫికెట్లు మంజూరు చేశారని, న్యాయం చేయాలని లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన అందే రత్నమాణిక్యం నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి మంగళవారం లక్ష్మణేశ్వరంలో ఆమె నివాసంలో రత్నమాణిక్యం కుమారుడు అందే సత్తిబాబు విలేకరులకు జరిగిన అన్యాయ్యాన్ని వివరించాడు. తమకు గ్రామంలో ఉన్న 77 సెంట్ల భూమిలో రొయ్యల సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చెరువుకు ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్ వేయించే నిమిత్తం ఎంపెడా సర్టిఫికెట్ అవసరమైనందున భీమవరం ఎంపెడా కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నామని, ఈ భూమిపై ఇదివరకే చాగంటి వెంకటముకేష్ పేరు మీద సర్టిఫికెట్ మంజూరైందని సమాధానమిచ్చారని తెలిపాడు. ఈ విషయమై చాగంటి ముకేష్‌ను ప్రశ్నించగా ఈ విషయంలో తనకు సంబంధం లేదని, తన పేరును వాడుకొని చాగంటి గణేష్ లబ్ధిపొందాడని, కావాలంటే ఫార్మర్ లాగిన్‌లో చెక్ చేసుకోమని సమాధాన మిచ్చాడని తెలిపారు. మొబైల్ నంబర్‌ను ఎంపెడా సిబ్బందితో చెక్ చేయించగా ఫార్మర్ లాగిన్లో గణేష్ నంబర్‌గా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. చాగంటి వెంకట ముకేష్, చాగంటి గణేష్ ఎంపెడా సిబ్బంది ఉద్దేశపూర్వకంగా తమ భూమి పేరుతో ఎంపెడా సర్టిఫికెట్‌ను వారి పేరు పైన రాయించుకుని 11 ఏళ్లుగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. తద్వారా సంవత్సరానికి 30 టన్నుల ఎక్స్‌పోర్ట్‌పై టన్నుకు రూ.3 లక్షల చొప్పున లబ్ధిపొందుతున్నారని వివరించాడు. 11 ఏళ్లకు గాను తాము నష్టపోయిన పరిహారాన్ని ఇప్పించాలని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో రైతులు పోలిశెట్టి వెంకట నారాయణ, కాల సుశీల, గుండుబోయిన వెంకట ముకేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆపదమిత్రలతో ఎంతో మేలు : జెడ్‌పి ఛైర్మన్

ప్రజాశక్తి - ఏలూరు

విపత్తుల సమయాల్లో అండగా నిలిచేందుకు ఆపదమిత్రలు ఎంతగానో దోహదపడతారని జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. స్థానిక జెవిఆర్ నగర్‌లోని సోషల్ సర్వీస్ సెంటర్‌లో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన ఆపదమిత్ర వాలంటీర్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ విపత్తు పీడిత జిల్లాల్లో కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయన్నారు. దీనిలో మన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకూడా ఉందన్నారు. విపత్తుల సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై 12 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. తొలివిడతగా ఏలూరు జిల్లాకు సంబంధించి ఏలూరు జిల్లాలో ఎంపిక చేసిన 250 మందికి 12 రోజులు పాటు సమగ్ర శిక్షణ అందించారన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన 100 మందికి 12 రోజులుపాటు శిక్షణా కార్యక్రమం సాగుతుందన్నారు. విపత్తులు సంభవించిన సమయంలో తక్షణం స్పందించేలా ముఖ్యంగా తుఫాను, వరద ప్రభావిత మండలాలు, గ్రామాల్లో ఎంపిక చేసిన కార్యకర్తలకు శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ఆపదమిత్ర కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిటిఎం జి.ప్రసంగిరాజు, డిపిఎం రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు టిడిపి నిరసన దీక్ష

ప్రజాశక్తి - తణుకు

టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి తక్షణం లబ్ధిదారులకు అందించాలని కోరుతూ బుధవారం టిడిపి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. రాష్ట్రపతి రోడ్డులోని కోర్టు ఎదురుగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ నిరసన దీక్ష జరుగుతుందన్నారు. టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మెరుగైన వైద్య సేవలందించాలి :గ్రంధి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన వైద్యులతో సమావేశమయ్యారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల డాక్టర్లు, సిబ్బంది మానవతా దక్పథంతో వ్యవహరించాలని, రోగుల నుండి ఫిర్యాదులు వస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.వీరాస్వామి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పెన్నాడ సర్పంచి చిల్లా అనూష, పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి సూచించారు. ఈ విధానంపై మంగళవారం ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు స్వర్ణ, నిరంజన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానంలో 14 రకాల వైద్యపరీక్షలు నిర్వహించి 67 రకాల మందులను గ్రామాల్లోనే అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు టి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వైస్ ఎంపిపి ఆదాడ లక్ష్మీ తులసి, వైద్య సిబ్బంది కె.శంకర్, చండీరాణి, ప్రసాద్, వనిత, సుజాత, చంద్రశేఖర్, వైఎస్ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు.



విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

వ్యాసరచన పోటీల్లో ఎస్‌కెఎస్‌డి విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - తణుకురూరల్

శ్రీసత్యసాయి సేవా సంస్థ వారు గత నెలలో నా జీవిత లక్ష్యం, దేశాభివృద్ధి అంశంపై జిల్లా, కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ విద్యార్థినులు ప్రతిభ కనబర్చారని మంగళవారం ఎస్‌కెఎస్‌డి కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాలకు చెందిన సిహెచ్ రోషిణి (బికాం ఒకేషనల్) మూడో సంవత్సరం జిల్లా, డిగ్రీస్థాయి తెలుగు విభాగంలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుందని తెలిపారు. ఇంగ్లీషు విభాగంలో ప్రథమ, కళాశాల స్థాయిలో తృతీయస్థానం వి.ఆదిత్య వంశీరాధిక (బిఎస్‌సి రెండో సంవత్సరం) గెలుపొందారని, కళాశాల స్థాయిలో తెలుగు విభాగంలో వి.నవ్యశ్రీ (బికాం ఒకేషనల్) మూడో సంవత్సరం ద్వితీయ స్థానంలో గెలుపొందారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థినులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, అధ్యాపకులు అభినందించారు.



అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

సీతారామపురంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి - మొగల్తూరు


సీతారామపురం సొసైటీ పరిధి మంగళగుంటపాలెంలో కళాజాతా బృందం సభ్యులు మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు అందించే వ్యవసాయ, వ్యాపార, రైతు నేస్తం తదితర రుణాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన సైబర్ నేరాలపై కీర్తన కల్చలర్ సొసైటీ కళాకారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఎం.ప్రశాంత్‌కుమార్, వై.శ్రీదేవి, వై.విజయ్ కుమార్, ఎం.తిరుపతికుమార్, వి.రమేష్ పాల్గొన్నారు.

అధికారం ఏ పార్టీకీ శాశ్వతం కాదు

ఎంఎల్ఎ మంతెన రామరాజు

ప్రజాశక్తి - ఉండి

అధికారం ఏ పార్టీకి శాశ్వతం కాదని, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలవంచితే అధికారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఎంఎల్ఎ మంతెన రామరాజు హెచ్చరించారు. నరసాపురం పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి బురిడీ రవిబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ మంగళవారం టిడిపి నాయకులతో కలిసి ఎన్ఆర్‌పి అగ్రహారం బిసి కాలనీలో రవిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ టిడిపిలో క్రియాశీలకంగా పనిచేస్తున్న రవిబాబుపై అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అధికార అహంభావంతో పోలీసుల సహాయంతో అర్తమూరులో జరిగిన గొడవకి రవిబాబుకు ఎటువంటి సంబంధం లేకపోయినా రవిబాబుపై నాన్ బెయిలబుల్ అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చేయించారని తెలిపారు. ఇది బాధాకరమన్నారు. ఉండి ఎస్ఐ పనితీరుపై జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, కాగిత మహంకాళి, సూర్య నారాయణరాజు, కట్టా రాంబాబు పాల్గొన్నారు.



రవిబాబు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ రామరాజు, నేతలు

ఆర్ఐగా వై.అప్పారావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పెనుమంట్ర

తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా వై.అప్పారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన ఎస్.లీలానాగేశ్వరరావు అత్తిలి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఏలూరు కలెక్టరేట్‌లో పని చేసిన వై. అప్పారావు బదిలీపై ఇక్కడకు వచ్చారు

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRARE OF FIRST CLASS TADEPALLIGUDEM
O.S.No. 232/2022

Between:
Vanteddu Kasi Viswanadha Rao ***...Plaintiff***
AND
Kaki Venkata Naresh ***...Defendant***
TO: Defendant:
1) Kaki Venkata Naresh, S/o. Kaki Naga Venkatarathnam, Aged 36 Years, Hindu, Male, H.No. 5-142, Opp. Panchayathi Office Road, Dippakayalapadu Village, Koyyalagudem Mandal, Eluru District-534312.

Please take notice that the above suit is filed by the Plaintiff to recovery of the suit amount, which is posted for the appearance of the above defendant on **15-11-2022 from 10:30 A.M.** onwards, on which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicate according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE,
N. SURYA MANI,
Tadepalligudem, Advocates,
03-11-22. Tadepalligudem

SUMMONS
IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRARE OF FIRST CLASS TADEPALLIGUDEM
O.S.No.397/2019

Between:
1) Ketala Satyanarayana ***...Plaintiff***
AND
1) Ketala Nageswara Rao and other ***...Defendant***
TO: DEFENDANT No.18:
18) Ketala Naga Durga, D/o. Peddintlu, Age 20, Hindu, Female, D.No.1-278, Pallipeta, Juttiga Village, Penumantra Mandal, West Godavari District, TPG PJCJC.

Please take notice that the above suit is filed by the plaintiff for partition against the defendants, which is posted for the appearance of the above defendant no.18 on **30-11-2022 from 10:30 A.M.** onwards, on which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicate according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE,
N. SURYA MANI,
Tadepalligudem, Advocates,
03-11-22. Tadepalligudem

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-JUDICIAL MAGISTRARE OF FIRST CLASS TADEPALLIGUDEM
I.A.No. 221/2022 in O.S.No. 232/2022

Between:
Vanteddu Kasi Viswanadha Rao ***...Petitioner /Plaintiff***
AND
Kaki Venkata Naresh ***...Respondent /Defendant***
TO: Respondent /Defendant:
1) Kaki Venkata Naresh, S/o. Kaki Naga Venkatarathnam, Aged 36 Years, Hindu, Male, H.No. 5-142, Opp. Panchayathi Office Road, Dippakayalapadu Village, Koyyalagudem Mandal, Eluru District-534312.

Please take notice that the above I.A.No.221/2022 is filed by the Petitioner to attach the petition schedule property before judgement, in the case the respondent fails to furnish security within the time given by the Hon'ble court which is posted for the appearance of the above respondent /defendant on **15-11-2022 from 10:30 A.M.** onwards, on which day you may appear in person or through your advocate and file your objections /pleadings if any. Otherwise the matter will be adjudicate according to law in your absence.

G.SYAMA PRASAD MUKHERJEE,
N. SURYA MANI,
Tadepalligudem, Advocates,
03-11-22. Tadepalligudem

మహారాజశ్రీ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ మరియు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, భీమడోలు, పశ్చిమగోదావరి జిల్లా
D.V.C. No. 1/2021

బిట్వీన్:
శ్రీమతి చిలకల వెంకట నాగ శిరోమణి ***...Complainant***
మరియు
చిలకల నాగ వెంకటకృష్ణ త్రిజగన్మోహన్ మరియు ఇతరులు ***...Respondents***

రెస్పాండెంట్ నెం-4: పలివెల వేధ లక్ష్మికుమారి, W/o. రాంబాబు, R/o. పద్మారావునగర్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద, సికింద్రాబాద్. ప్రస్తుత నివాసము: బావి వీధి, పూళ్ళ, భీమడోలు మండలం.

రెస్పాండెంట్ నెం-7: పలివెల రాంబాబు, పద్మారావునగర్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద, సికింద్రాబాద్. ప్రస్తుత నివాసము: బావి వీధి, పూళ్ళ, భీమడోలు మండలం.

రెస్పాండెంట్ నెం-10: నీలం జ్యోతిశ్రీ, D/o. సత్యనారాయణ, R/o. దుద్దెపూడి గ్రామం, H/o. పూళ్ళ, భీమడోలు మండలం.

పైన తెలిపిన చిలకల వెంకట నాగ శిరోమణి అను వారు మీమీద పై కోర్టు వారి ఎదుట గృహహింస చట్టము క్రింద కేసు ఫైల్ చేసినందున శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ముఖముగా తెలియజేయుటకు ఆర్డరు వేసియున్నారు. కావున వాయిదా **తేది. 28-11-2022 తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరవగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

M.VASUDEVUDU
భీమడోలు Advocate, Eluru
తేది:4-11-2022 Cell: 9848607666